మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఓటరు తీర్పు ఎటు..!







**పాలమూరు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కౌంటర్లు, మాటల తూటాలతో ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు సైతం చేసుకుంటున్నారు. పార్టీల నేతలు సైతం ఇక్కడి నుంచే అధికారపక్షంపై కౌంటర్లు విసురుతున్నారు. పాలమూరుపై పట్టు కోసం విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రధానంగా పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ముందుకు సాగుతుండగా, డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్, అవినీతి రహిత పాలన, రామరాజ్యం బీజేపీతోనే సాధ్యం అంటూ భరోసా ప్రచారాలు హోరెత్తిస్తున్నారు. 2014లో తెలంగాణవాదంతో ఓటరు తీర్పు ఇవ్వగా, 2018లో అభివృద్ధి, సంక్షేమ నినాదంతో ఎన్నికల్లో విజయఢంకా మోగించింది బీఆర్ఎస్, ప్రస్తుతం ఓటరు తీర్పు ఎలా ఉంటుందో అన్న ఉత్కంఠ అయితే ప్రతి ఒక్కరిలో ఉన్నది.**

***- మహబూబ్‌నగర్ ప్రతినిధి, నవంబర్ 20, ప్రభాతవార్త***

- అభివృద్ధి వైపా..మార్పు వైపా..
- రోజురోజుకు మారుతన్న సమీకరణాలు
- 2014లో తెలంగాణ వాదానికే మొగ్గు..
- 2018లో అభివృద్ధి, సంక్షేమం వైపు..
- మార్పు కావాలంటున్న కాంగ్రెస్
- ప్రచారంలో మాటల తూటాలు..కౌంటర్లు..
- రసవత్తరంగా రాజకీయాలు..

విలక్షణమైన తీర్పు పాలమూరు ఓటర్ల సొంతం. వారికి అనుకూలంగా మంచి చేస్తున్న ప్రభుత్వంపై అనూకూలంగా తమను పట్టించుకోని పార్టీలకు వ్యతిరేఖంగా ఉండడం సర్వసాదరణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే వ్యక్తిగా, పార్టీకా అనే స్థాయిలో ప్రజల్లో మార్పు వచ్చిందని చెప్పవచ్చు. అధికారం పార్టీ బీఆర్ఎస్‌లో కొంత మేర వ్యతిరేఖత ఉన్నట్లు తెలుస్తున్నది. పథకాల అమలు విషయంలో ముఖం చూసి బొట్టు పెట్టారు అనే స్థాయిలో అక్కడక్కడ విమర్శలు వెల్లువెత్తాయి. అయితే మేనిఫెస్టోలోని అంశాల అమలు, అంతకు మించి బీఆర్ఎస్ పథకాలు అమలు చేసిందని చెప్పవచ్చు. అధికారం పక్షంపై ముఖ్యంగా యువతలో అక్కడక్కడ నోటిఫికేషన్ల విషయంలో కాస్త మైనస్ అయినట్లు పలువురు యువకులు అభిప్రాయపడుతున్నారు.

**అభివృద్ధి ఆగిపోతుందంటూ..బీఆర్ఎస్..**

గత తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. పెన్షన్, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని చెబుతున్నారు. 55ఏండ్లు కాంగ్రెస్ పాలించి కనీసం తాగునీళ్లు కూడా ఇవ్వలేదని, వ్యవసాయానికి కరెంట్ కూడా ఇవ్వలేదని, పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే వస్తాయని ప్రచారాస్త్రాలుగా వాడుకుంటున్నారు. అభివృద్ధి కొనసాగాంటే మళ్లీ కారే రావాలంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరులోని 14నియోజకవర్గాల్లో అభ్యర్థులు పాలమూరు కరువును తరిమించి కేసీఆర్ అని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో 20లక్షల ఎకరాలకు నీళ్లందిస్తామని ప్రచారంలో చెబుతున్నారు. ఇప్పటికే మోటారును ప్రారంభించామని, మరో మూడు నాలుగు నెలల్లో సాగునీరందిస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల్లో చెబుతున్నారు.

**బీసీ ముఖ్యమంత్రితో బీజేపీ..**

ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీ అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తాము అధికారంలో వస్తే బీసీ అభ్యర్థినే ముఖ్యమంత్రిగా చేస్తామని బీజేపీ నేతలు సభల్లో ప్రచారంలో మాట్లాడుతున్నారు. అవినీతి రహిత, రామరాజ్యం పాలన రావాలంటే అది బీజేపీతోనే సాధ్యమని, బీసీ జనగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన అభ్యర్థులను కేటాయిస్తామని చెబుతూ వస్తున్నారు.

**ఆరు గ్యారంటీలతో ప్రజల్లోకి..**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రరారాస్త్రాలుగా ఉపయోగిస్తున్నారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొన్ని పథకాలు సైతం కీలకంగా దోహదపడ్డాయని మేధావులు చెబుతున్నారు. ముఖ్యంగా రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500 వంట గ్యాస్ సిలిండర్, 18 ఏండ్లు దాటిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ వంటి పథకాలతో ఓటర్లను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయని రాజకియ విశ్లేషకులు చెబుతున్నారు. ఉమ్మడి పాలమూరులో జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ముందంజలో ఉండగా, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, షాద్‌నగర్, మక్తల్‌లో కాంగ్రెస్ బలంగా ఉండగా అలంపూర్, గద్వాల, నారాయణపేటలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా నేలా స్థాయిలో ఉన్నట్లు సర్వేల ద్వారా తెలుస్తున్నది. అయితే ఉమ్మడి పాలమూరులో బలమైన శక్తిగా ఎదిగి, రెండు సార్లు అత్యధిక సీట్లు సాధించిన బీఆఎర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ బలం ఏమేరకు దోహదం చేస్తుందో వేచి చూడాల్సిందే.. ఓటర్లు ఏ వైపు ఉంటారో..తీర్పు ఎలా ఇస్తారో చూద్దాం.

# ఓటరు చీటీల పంపిణీపై దృష్టి కేంద్రీకరించాలి..

## 100 శాతం పంపిణీ చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 20 ప్రభాతవార్త :** ఈనెల 22లోగా నూటికి నూరుశాతం ఓటరు సమాచార చీటీలను ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 43 శాతం మాత్రమే ఓటరు సమాచార చీటీలను పంపిణీ చేయడం జరిగిందని, రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఈనెల 22 (బుధవారం)లోగా నూటికి నూరుశాతం ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార చీటీల పంపణీపై సోమవారం ఆయన తనక్యాంపు కార్యాలయం నుండి సెక్టోరల్ అధికారులు, బిఎల్ఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 22లోగా నూటికి నూరుశాతం ఓటరు సమాచార చీటీలు పంపిణీ చేయాలని, లేనట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఓటరు సమాచార చీటీలు ఓటర్లకు మాత్రమే అందజేయాలని, చీటీల పంపిణీలో ఎలాంటి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా డబుల్ ఓటు ఉన్నవారికి ఓటరు సమాచార స్లిప్పు ఇవ్వవద్దని, అలాగే ఒకరికే ఎక్కువ మొత్తంలో ఓటరు సమాచార స్లిప్పులను ఇవ్వకూడదని చెప్పారు. సెక్టోరల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో తిరుగుతూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యతా అంశంగా తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో ఓటరు చీటీల పంపిణీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా జిల్లా సంక్షేమ అధికారి, స్పెషల్ కలెక్టర్ ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా జిల్లా సంక్షేమ అధికారి, స్పెషల్ కలెక్టర్ ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై ఫోన్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జ్యోతి, సెక్టోరల్ అధికారులు, బిఎల్ఓలు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.




టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జి. రవినాయక్

# మార్కండేయ రైతుల ఆశలకు జీవం..!

## మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి, నవంబరు 20 ప్రభాతవార్త :** దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూసిన ఆ గ్రామాల రైతుల ఆశలకు మార్కండేయ ప్రాజెక్టు జీవం పోసిందని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. షాయినపల్లి గ్రామశివారులోని మార్కండేయ ప్రాజెక్టు పంపింగ్ పనులను సోమవారం ఆయన సందర్శించారు. నాగం మాట్లాడుతూ బిజినేపల్లి మండలంలోని ఎత్తు ప్రాంతాలకు మార్కండేయ పూర్తి కావడంతో ఏడు గ్రామాలతో పాటు 18 తండాలకు సాగునీరు, తాగు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. సాగునీరందని పరిసర గ్రామాల చెరువులో నింపితే బీడు భూములు సాగులోకి వస్తాయని చెప్పారు.ఎంజిఎల్ఐ కాల్వకు ఎత్తు ప్రాంతాల్లో ఉండడం వల్ల ఇన్నాళ్లు సాగునీటికి నోచుకోలేకపోయాయని ఇకమీదట 8 వేల ఎకరాలకు సాగునీరు పుష్కలంగా అందుతుందని ఏ ఒక్క రైతు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా వర్షాధారం పైనేపంటలు సాగు చేసుకునే పరిస్థితి ఉండేదని, మార్కండేయ ప్రాజెక్టు ద్వారా బీడువారిన పొలాల్లో కృష్ణా జలాలు పారేలా ముఖ్యమంత్రి కెసిఆర్ చర్యలు తీసుకున్నారని చెప్పారు. గతంలో ఆంధ్ర పాలకుల పరిపాలన వల్ల పాలమూరు జిల్లా ఎడారిగా మారిందని మన ప్రాంతానికి దక్కాల్సిన నీటిని అక్రమంగా తీసుకుపోయారని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని గిరిజనులు బ్రతుకు దెరువు లేక బొంబాయి తోవ పట్టిన బతుకులు సొంత గ్రామాల్లో సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.53లక్షల ఎకరాలకు కృష్ణాజలాలు అందుతున్నాయని పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు వట్టెం రిజర్వాయర్ పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గంగనమోని కిరణ్, అర్థంరవి,వైస్‌ఎంపిపి చిన్నారెడ్డి,తిరుపతిరెడ్డి,సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి,లింబియానాయక్,అంజి, కృష్ణనాయక్,బిజ్జనాయక్,బాలమణెమ్మ,నరెందర్‌గౌడ్,రాజేందర్, మల్లేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మార్కండేయ లిఫ్ట్ పంపింగ్ నీటిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

# రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన కర్నాటక విద్యా శాఖ మంత్రి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 20,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మంగళవారం జరిగే రేవంత్ రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని కర్ణాటక విద్యా శాఖ మంత్రి సుధాకర్ పరిశీలించారు.బహిరంగ సభ సంబంధించిన ఏర్పాట్ల ను అడిగి తెలుసుకున్నారు.సభకు తరలి వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నిర్వహకులకు సూచించారు.వనపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా కొల్లాపూర్,దేవరకద్రల నుంచి జనాలు తరలి వస్తారని చెప్పారు.వనపర్తి సెగ్మెంట్‌లో గోపాల్ పేట మండలంలో రేవంత్ రెడ్డి రోడ్డు షో ఉంటుందన్నారు.ఆ తర్వాత వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.సభ వేదిక ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు.ఆయనతో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎన్నికల అబ్జర్వర్ బివి మోహన్,వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేఘారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్,ఎంపీపీ,కిచ్చా రెడ్డి,మాజీ ఎంపీపీ,శంకర్ నాయక్ తదితరులు పరిశీలించారు.



రేవంత్ రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కర్నాటక విద్యా శాఖ మంత్రి సుధాకర్

# సర్వాయి పాపన్న మనకు ఆదర్శం...

**మీకు అండగా నిలిచిన ప్రభుత్వానికి మీరు అండగా నిలవండి...**

**గీత కార్మికులను ఆదుకున్నది కేసీఆర్.. గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల...**

**కొత్తకోట,నవంబర్ 20,ప్రభాతవార్త:** సర్వాయి పాపన్న మనకు ఆదర్శం అని మీక అండగా నిలిచిన ప్రభుత్వానికి మీరు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీపీఆర్ గార్డెన్స్‌లో దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని గ్రామల గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని గ్రామల గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్‌తో కలిసి హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులను ఆదుకున్నది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నదని మండిపడ్డారు.గౌడ కులస్తులకు ఆత్మగౌరవం కోసం హైదరాబాద్ లో గౌడ్ భవనం నిర్మాణం చేసిందని అలాగే హైదరాబాద్ సెంటర్లో నీర కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.గీత కార్మికుని కింద 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తుందని అన్నారు.మంచి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు.అనంతరం వివిధ పార్టీల నుండి గౌడ కులస్తులు బిఆర్ఎస్ పార్టీలో కాటం ప్రదీప్ కుమార్ గౌడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముందుగా గీత కార్మికులను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్,శేఖర్ గౌడ్,వెంకటన్న గౌడ్,తిరుపతన్న గౌడ్,కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# మాట ఇచ్చి మోసం చేసే నైజాం కేసీఆర్‌ది..!

- ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు...
- పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, బీజేపీ ఎన్నికల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**వెల్దండ, నవంబర్ 20 ప్రభాతవార్త:**నీళ్లు, నిధులు, నియామకాలపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మాట ఇచ్చి ముఖ్యమంత్రి పీఠమెక్కిన కేసీఆర్ మాట మరిచి మోసం చేశారని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలంలో సోమవారం బీజేపీ సకలజనుల విజయ సంకల్ప ఎన్నికల బహిరంగ సభలో కల్వకుర్తి బీజేపీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారికి మద్దతుగా ఈటెల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అన్ని రంగాల్లో విఫలమైందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ రాజ్యాంలో సంఘాలు, యూనియన్లు, సమ్మెలు వద్దని ఇందిర్‌పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్‌ను ఎత్తివేసి హక్కులను కాలారాశరాన్నరు. దళితుడిని మొదటి ముఖ్యమంత్రి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగమని ఎన్నో మోసపూరిత హామీలు ప్రకటించారన్నారు. అనగారిన వర్గాలకు రాజ్యాధికారం కావాలనేది బీజేపీ లక్ష్యమని, సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను నిలిపివేశారని, కేసీఆర్ వేధింపులు, రాజకీయాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు, మద్యాన్ని నమ్ముకొని కుట్రలు, కుతంత్రాల పాలన చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రైతులకు సబ్సిడీ తొలగించి కేవలం రైతు బంధు ఇస్తూ రైతులను మభ్య పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన సంపదను ముఖ్యమంత్రి కేసీఆర్ హర్యానా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులకు పంచుతున్నాడని, తెలంగాణ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారిని పరామర్శించిన పాపన పోలేదన్నారు. ఆప్‌కి సర్కార్ కిసాన్‌కి సర్కార్ అని నినాదాలు ఇస్తున్న కేసీఆర్ మాట ఇస్తే మోసం చేయడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య ఆయన దుయ్యబట్టారు. మాదిగల వర్గీకరణ కోసం బీజేపీ పార్టీ అన్ని విధాల ప్రయత్నిస్తోందన్నారు. కల్వకుర్తి ప్రజల కష్టాల గురి ంచి ఏనాడు గత అసెంబ్లీలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడిన దాఖలాలు లేవని, కల్వకుర్తి ప్రజలను నమ్ముకొని 5సార్లు ఓటమిని చూసిన ఏనాడు నిరుత్సాహ పడకుండా ప్రజా ఉద్యమాలు చేసిన ఏకైక నాయకుడు తల్లోజు ఆచారి అన్నారు. ఈ నెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారికి మద్దతుగా నిలిచి కాశయం జెండాను ఎగురవేయాలని, 5సార్లు ఓడిపోయిన మొక్కవోని దీక్షతో 6వ సారీ మీ ముందుకు వచ్చారని, కష్టపడి పనిచేసే నైజాం ఆచారిదని, ఆచారిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు.

**ఎత్తిన జెండా దించలే....**

18 సంవత్సరాల ప్రాయంలో తాను కాశయం జెండా పట్టుకొని నేటికి ఎత్తిన జెండా దించలే, పార్టీలు మారలేదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, కల్వకుర్తి ప్రాంతానికి రైల్వే ప్రాజెక్టును తీసుకొస్తానని, ఇప్పటికే రూ.14కోట్లతో సర్వే కోసం నిధులు తీసుకొచ్చానని, కరోన క్లిష్ట సమయంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, కవితలు ఎక్కడికిపోయారని, ఫాంహౌస్‌లో నిద్రపోతే ఈటెల రాజేందర్ రాత్రింబవళ్లు తిరిగి ప్రజలను కాపాడుకున్నారని గుర్తు చేశారు. 6వ సారి మీ బిడ్డగా ముందుకొస్తున్నా... అసెంబ్లీకి పంపించి కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే కృష్ణనాయక్, పార్టీ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, నాయకులు చిందం కృష్ణయ్య, వై.విజయేందర్‌రెడ్డి, నక్కరకంటి శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, జంగయ్యయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజానీకం

# పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు ఉండాలి..

**ఓటరు స్లిప్పులను ఓటర్లకందరికి పంపిణీ చేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**లింగాల, నవంబరు 20 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలోని అంబటిపల్లి లింగాల,బాకారంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ పర్యటించారు. ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల నంబర్ 192,193,194,195,200,185 పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనల ననుసరించి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు విద్యుత్, ఫ్యాన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. లింగాల పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఎత్తుగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దివ్యాంగులు వీల్ ఛైర్‌తో వచ్చే విధంగా తక్కువ ఎత్తులో ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు. లింగాల మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు 22వతేదీ వరకు 100 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజు కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీటి వసతి సౌకర్యాలతో పాటు మహిళలు, పురుషులకు నేరుగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయా కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా యువత, మహిళ ఓటర్లపై దృష్టి సారించాలన్నారు. పోలింగ్ ఓటు హక్కు కలిగిన వారంతా తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు తుచ తప్పకుండా పాటించడంతో పాటు అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట లింగాల ఎంపిడిఓ, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.





లింగాల మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీసులు..

**ఆర్టీసి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 20 ప్రభాతవార్త :** మక్తల్ 77 నియోజకవర్గంలో ఎన్నికల విధులను నిర్వహించే పోలీసు, ఆర్టీసి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు, ఆర్టీసి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో 37 మంది పోలీసు సిబ్బందికి 37 మంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్నారు. ఆర్టీసి 13 మందికి 9మంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకుని ఓటు వేయడం జరిగింది. అలాగే వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ రాంచందర్, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, ఫిషరీస్ అధికారి రాణాప్రతాప్, తహసిల్దార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడికి ఘనసన్మానం



లక్ష్మీనివాస్‌కు సన్మానిస్తున్న అంజన్నయాదవ్

**దేవరకద్ర, నవంబరు20 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం టీఎస్ఎస్ఓ(తెలంగాణ సోషి యల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడు యం.లక్ష్మీనివాస్‌కు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్ అధ్వ ర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనివాస్‌కు పూల మాలలు వేసి శాలువాలతో సన్మానించారు. అలాగే జెట్టి నరసిహ్మారెడ్డి, బాల్‌రాజ్‌లను కూడ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ(తెలంగాణ సోషియల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడు యం.లక్ష్మీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో తమ అసోసియషన్ బీఆర్ ఎస్‌కు మద్దతు ఇస్తుందన్నారు. అందులో భాగంగానే దేవరకద్ర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కూడ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర వైస్ చైర్మెన్ రంజిత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు లాల్‌కోట కెంగూరి అంజన్న యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ లాల్‌కోట రాము, నాయకులు కొండా భాస్కర్‌రెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జకీ, రాము తదితర పార్టీ యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## కావలి అశోకును అభినందించిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్20, ప్రభాతవార్త:** పెబ్బేరు నుండి శబరిమల వరకు పట్టణానికి చెందిన కావలి అశోక్ పాదయాత్ర చేపట్టారు. శబరిమల యాత్ర ముగించుకుని సోమవారం వనపర్తి కి వచ్చిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కావలి అశోక్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని 31 రోజులు పాదయాత్రగా వెళ్లడం జరి గిందని ఆయన తెలిపారు.

## దేవరకద్రలో ఘనంగా గ్యార్మీ వేడుకలు



**దేవరకద్ర, నవంబరు20 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం లారీ అసోసియేషన్ అధ్వర్యంలో గ్యార్మీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవరకద్రలో లారీ అసోసి యేషన్ అధ్వర్యంలో గ్యార్మీ వేడుకలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యార్మీ జెండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ఫాతెహ కార్యక్రమాన్ని కూడ నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు మునీర్, లక్ష్మి నారాయణ, జహంగీర్, సుల్తాన్, అతీఫ్, ల్యాఖత్, ముజీబ్‌లతో పాటు లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన మొగిలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 20, ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన మొగిలిసత్యారెడ్డి సొంతగూటికి (కాంగ్రెస్‌లో)చేరారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన ఆయన కొన్ని అనివార్య కారణాలవల్ల టిఆర్ఎస్ నుంచి బయటికి వచ్చి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్నారెడ్డి పక్షాన నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు సుప రిచితులయ్యారు. ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆయనకు గద్వాల ఇన్చార్జిగా కూడా బాధ్యతలు అప్పగించారు. ఇదే క్రమంలో ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకొని ఏఐసీసీ పెద్దలకు మరింత దగ్గరయ్యారు. అయినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవల బిఆర్ఎస్ లో చేరారు. ఈ నేథ్యంలో రాష్ట్రంలో, వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ వేవ్ బాగా కనిపిస్తుండడంతో ఏఐసీసీ పెద్దల సూచన మేరకు సోమవారం ఉదయం హైదరాబాదులోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మెగారెడ్డి గెలుపుకు కృషి చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి నియామకం



వరప్రసాద్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న చిక్కుడు వంశీకృష్ణ

**వెల్దండ, నవంబర్20 ప్రభాతవార్త:** మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ సోమవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా మన్నారు. నియామకానికి సహకరించిన పార్టీ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వరప్రసాద్‌రెడ్డిని పలువురు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**
Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
*Name of Constituency: **83 - KALWAKURTHY**
**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w, 34 IPC, Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

## హోమ్ ఓటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్20 ప్రభాతవార్త:** హోమ్ ఓటింగ్ నిస్వార్థంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఐడీఓసీ కార్యాలయంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట రిటర్నింగ్ అధికారులతో హోమ్ ఓటింగ్‌పై జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కొల్లా పూర్ నియోజకవర్గాల్లో ఈ నెల 21,22 తేదీల్లో, అచ్చంపేట నియోజకవర్గంలో 23,25తేదీల్లో నిర్వహించే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పకడ్బందిగా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అచ్చంపేట నియో జకవర్గంలో 136 మంది, కొల్లాపూర్ నియోజకవర్గంలో 68 మంది, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 33 మంది ఓటర్లు హోమ్ మీటింగ్ సదుపాయాన్ని వినియోగించుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో మూడు రూట్లలో 3 బృందాలుగా ఏర్పాటు చేయడమైందన్నారు. రాజకీయ పార్టీ లకు సమాచారం అందజేసి వారి సమక్షంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారులు దీపక్ కుమార్, వెంకట్‌రెడ్డి, గోపిరామ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీలను అరికడుదాం..దోపిడీ పాలనను తరిమేద్దాం

### ఓటర్ల చైతన్య యాత్రలో మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి




కొత్తకోటలో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

**కొత్తకోట, నవంబర్ 20, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీలను అరికడుదామని దోపిడీ పాలనను తరిమేద్దామని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. ఓటర్ల చైతన్య బస్సు యాత్ర సోమవారం కొత్తకోటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఆశపడ్డాం కానీ ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నాడని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆదాని, అంబానీ కుటుంబాలకు మోడీ తకట్టు పెట్టడాని అన్నారు. ఈ ప్రభుత్వాల గద్దె దించడమే మా లక్ష్యమని అన్నారు. తెలంగాణ లో అవినీతి ఆర్థిక దోపిడీ రాజకీయలని ఓడిద్దామని మత విద్వేష విభజన నియంతృత్వ పాలనతో ఆదాని అంబానీ లకు సేవ చేస్తున్న వారిని ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఈ యాత్రకు బీఎస్పీ నాయకులు డేవిడ్ రాజ్ మద్దతు పలికారు.

## నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడాలి



మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

**అమరచింత, నవంబర్20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కదుమూర్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి దళితులను మోసం చేశారని మళ్లీ దళితులను మోసం చేయడానికి దళిత బంధు పథకం పేరుతో దళిత, గిరిజనులను మోసం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ ఎన్నికలలో హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫల మైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఏటీఎం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిమాయమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోం భూపాల్, ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అయు భూ ఖాన్, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు



సంగినేనిపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం బుచ్చయ్య

**వీపనగండ్ల, నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని ఏపియం బుచ్చయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొర్లకుంట, బొల్లారం, సంగినేనిపల్లి, వల్లభాపూర్ గ్రామాలలో మహిళా సంఘాల (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యాం క్వింటాల్ కు రూ 2023/ బి గ్రేడ్ ధాన్యానికి 2183/ రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఏ.ఈ.ఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మాధవస్వామి ఆయా గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులు మంగమ్మ, సుశీలమ్మ, చిన్నమ్మ, జ్ఞానేశ్వరి, రమాదేవి వివోఏలు జ్యోతి, రామస్వామి, సత్యం, నరేష్, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం విజయవంతం



కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత

**ఉప్పునుంతల, నవంబరు 20 ప్రభాతవార్త:** ఐసిడిస్ బల్మూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అకృత్యాలు, పిల్లల సాధికారత, ఆరోగ్య భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. సాంగ్స్, స్పీచ్‌లో పాల్గొన్న పిల్లలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం పిల్లలకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత, బిపాషా, చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ మల్లేష్, ఉమెన్‌హబ్ సునీత, చైల్డ్ హెల్ప్ లైన్‌ప్రమీల, వైద్యాధికారిణి సంధ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**అచ్చంపేట, నవంబర్20 ప్రభాతవార్త:** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధి లింగాల మండలంలోని అంబటి పల్లి, లింగాల, బకారంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ల్లో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్ల నెంబర్లు 192, 193, 194, 195,200,205,185తో పాటు పలు కేంద్రాలను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలను అనుసరించి అధికారులు ఏర్పాటు చేసిన సౌక ర్యాలు విద్యుత్, ఫ్యాన్ల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. లింగాల పోలింగ్ కేంద్రంలో ర్యాంప్ ఎత్తుగా ఉండటాన్ని గమ నించిన కలెక్టర్ దివ్యాంగులు వీల్‌చైర్‌తో వచ్చే విధంగా ఎత్తును తగ్గించి ర్యాంప్ నిర్మాణం చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు 22వ తేదీ వరకు 100 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజు కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీటి వసతి సౌకర్యాలతో పాటుమహిళలు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయా కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కేంద్రాల్లో ఎమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని, పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ శాతం పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. యువత మహిళా ఓటర్లపై దృష్టి సారించాలని, పోలింగ్ రోజు ఓటు హక్కు కలిగిన వారందరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట అధికారులు, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.



బీఎల్ఓలతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సతీష్‌కుమార్ ఐఎఎస్

**అచ్చంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త:** మల్లాపూర్‌పెంట, సార్లపల్లిపెంట, ఫర్హాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సతీష్‌కుమార్ ఐఎఎస్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందజేయాలని, ఈవీఎంల నిర్వహణ, భద్రతపరమైన అంశాలపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్‌రెడ్డి, ఐటీడీఎ మేనేజర్ జాఫర్ తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

**గద్వాల నియోజకవర్గం ప్రతినిధి నవంబర్20 ప్రభాతవార్త:** మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త పెద్దపల్లి అశోక్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ.. ఈ సందర్భంగా సరితమ్మ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశంతంగా జరగాల్సిన ఎన్నికలను దాడులతో, అక్రమ మార్గాన్ని ఎంచుకొని ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి దొడ్డిదారిన గెలవాలని చూస్తున్నారు. ఈ దాడులు మీ దౌర్జన్యాలు ఎక్కువ కాలం నిలబడవు అంతిమంగా ప్రజాస్వామ్యం గెలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని నేనున్నానని, పార్టీ అండగా ఉందని అశోక్ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో కాంగ్రెస్ విజయభేరి సభ

### -సభ స్థలిని పరిశీలించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని శ్యాం పంక్షన్‌హాల్ వెనుక ఖాళీ స్థలంలో భారీ బహిరంగ సభకు చేస్తున్న ఏర్పాట్లను పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి, పీసీసీ జనరల్ సెక్రటరి, సభ అబ్జర్వర్ భవాని, వంశీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ భారీ బహిరంగ సభకు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూఅచ్చంపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో నాయకులు సయ్యద్ ముస్తాక్, సయ్యద్ జమీల్ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సురేష్ తో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, నాగమ్మ తండా సర్పంచ్ మురళి తో పాటు 10 మంది తండా నాయకులు వేరువేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపూర్‌లో:** ఖిల్లా ఘనపురం మండలంలో సోమవారం ఉదయం మంత్రి నిరంజన్‌రెడ్డి కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని స్థానిక నాయకులతో కలిసి తిరుమలాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.3 లక్షలతో పీర్ల చావిడి సమీపంలోకమ్యూనిటీ హాల్ నిర్మాణం రూ.4 లక్షలతో బస్టాండ్ షెల్టర్ నిర్మాణం, రూ.5 లక్షలతో మొగుళ్ళకుంట తండా వద్ద పైపు కల్వర్ట్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు, చేయడం జరిగిందని వారు వివరించారు. ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి భారీ మెజార్టితో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. వారి వెంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో బంగారు మంగళసూత్రాలు చోరీ

**చిన్నచింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వచ్చిన భక్తులకు దొంగల చేతివాటాన్ని చూపించారు. సోమవారం జాతరకు వచ్చి మహిళ భక్తుల మంగళసూత్రాలు చోరీకి గురయ్యాయని ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చిన మహబూబ్‌నగర్ జిల్లా కోటకదిర గ్రామానికి చెందిన కోస్గి మంజుల, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన కోరి స్వాతి ఇరువురు మహిళా భక్తురాళ్ల బంగారు మంగళసూత్రాలు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి చోరీకి గురయ్యాయని ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి:** మండల పరిధిలోని కురుమూర్తి గ్రామానికి చెందిన కటికె మహేష్ (46) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారని ఎస్సై తెలిపారు. మృతుడు రేకుల ఇంట్లో ఇనుప స్థంభానికి తాకడంతో విద్యుత్ షాక్ కారణంగా అపస్మారక స్థితిలో పడిపోవడంతో భార్య కటికె చంద్రభాయి భర్త చేయి పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగలడంతో వెంటనే చుట్టుపక్కల వాళ్లని పిలిచి ఇంట్లో విద్యుత్‌ను నిలిపివేశారు. అప్పటికి విద్యుత్ షాక్‌కు గురై భర్త చనిపోయి ఉన్నాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

**బిజినేపల్లి, నవంబరు 20 ప్రభాతవార్త:** వెలుగొండ గ్రామానికి చెందిన హరీష్ (20) మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. హరీష్‌ను అదే గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు దూషించడంతో మనస్థాపంతో పురుగుల మందు సేవించినట్లు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని గుర్తించిన కుటుంబీకులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్‌మిశ్ర
- పాలమూరు యూనివర్సిటీలో అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఈనెల 30న నిర్వహిస్తున్న పోలింగ్‌లో ప్రతి విద్యార్థి పాల్గొని ఓటు వేయడమే కాకుండా వారి తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారితో సైతం ఓటు వేయించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్‌మిశ్ర అన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులకు తెలియజేశారు. 30వ తేదీ నిర్వహించే ఎన్నికల పోలింగ్ స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారని, 18 సంవత్సరాల పైబడిన, కొత్తగా ఓటుహక్కు పొందినందున వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 30వ తేదీ కేంద్ర ఎన్నికల సంఘం సెలవుదినంగా ప్రకటించినందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొని వినియోగించుకోవడమే కాకుండా, వారి తల్లిదండ్రులతో పాటు,చుట్టుపక్కల వారిని ఓటేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ ద్వారా తమ ఓటు ఎక్కడుందో తెలుసుకునేందుకు, అదేవిధంగా పోలింగ్ కేంద్రం వివరాలు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చని, ఎన్నిలలో జరిగే అక్రమాలను ఫిర్యాదు చేసేందుకు సి విజిల్ వంటి యాపులను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, సరైన నాయకులను



మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

ఎన్నుకునేందుకు ప్రజాస్వామ్యంలో నిర్వహించే పోలింగ్ దినోత్సవం ఒక పండగ లాంటిదని, ప్రతి ఓటరు ఓటు హక్కును కలిగి ఉంటాడని, పోలింగ్ రోజున ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 5 గం.లలోపు ఖచ్చితంగా కుటుంబ సభ్యులతో సహా వెళ్లి ఓటు వేయాలని పునరుద్ఘాటించారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు దినోత్సవం నిర్వహిస్తున్నదని, గతంలో మాదిరి కాకుండా సంవత్సరంలో నాలుగుర్లు 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఈ విడత కేంద్ర ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి ఓటు విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇందుకుగాను ఫామ్ 12 డి ఇస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఫొటో ఓటరు గుర్తింపుతో పాటు ఎన్నికల సంఘం అనుమతించిన ఉపాధి హామీ జాబ్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, పెన్షన్ పేపర్ డాక్యుమెంట్, ఉద్యోగి జారీ చేసిన గుర్తింపు కార్డు, ఎంప్లాయ్ కార్డులలో ఏదో ఒక దానిని చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఓటు అనేది హక్కుతో పాటు బాధ్యత కూడా అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ద్వారా నోటా వివి ప్యాట్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు డా.కుందన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, తన భవిష్యత్తుతో పాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమేనని తెలిపారు. ఎన్నికలలో డబ్బు, మద్యం వంటివి ప్రభావితం చూపకుండా స్వేచ్ఛగా, శాంతియుతంగా ఓటు వేసేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టిందని, ఎన్నికలలో ఏవైనా అక్రమాలు జరిగినట్లయితే సివిజిల్ ద్వారా ఫిర్యాదు చేస్తే కేవలం 15 నిమిషాలలో ఎఫ్ఎస్‌టి బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ పరిశీలకురాలు ఇలక్కియా కరుణాగరన్ మాట్లాడుతూ కుల,మత, జాతి వర్గ విభేదాలు లేకుండా ఓటింగ్‌లో అందరు పాల్గొని ఓటువేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలలో యువ ఓటర్లు వారి ఓటుహక్కు విలువలను తెలుసుకుని ఓటును సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ నెల 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఓటరు జాబితా, పట్టణ స్థాయిలో ఓటుశాతం పెంచేందుకు చేపట్టిన చర్యలు, డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి అంశాలపై తెలియజేశారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉప కులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమైనదని అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు వేయాలని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు మాట్లాడారు. స్వీప్ నోడల్ అధికారి, డీఈఓ రవిందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాక ఓటరు అవగాహనకై నేను తప్పనిసరిగా ఓటు వేస్తానని చేపట్టిన సంతకాల ప్రచారాన్ని ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకురాలు సంజయ్‌కుమార్ మిశ్ర


అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

## కురుమయ్య దర్శనం...సర్వ పాపహరణం


స్వామివారికి దాసంగాలు సమర్పిస్తున్న మహిళలు

**చిన్నచింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త:** కొలిచిన వారికి కొంగు బంగారం పల్లె జనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమయ్యను దర్శించుకుంటే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. కార్తీక మాస తొలి సోమవారం సందర్భంగా కురుమయ్య కొండకు భక్తుల తాకిడి అధికమైంది. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని పల్లెజనుల నమ్మకం. స్వామివారికి దాసంగాలతో భక్తులు మొక్కులు సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జాతర మైదానంలోని వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడిగా మారాయి. కార్తీక తొలి సోమవారం సందర్భంగా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామిని ప్రార్థించారు. భక్తులతో కురుమూర్తి కొండ పులకించింది.


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

## ఆటోబోల్తా : మహిళ మృతి

**కొల్లాపూర్, నవంబరు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగోటం గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి గంగమ్మ బొల్లారం (40) గ్రామానికి కూరగాయలు అమ్ముకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడడంతో తీవ్ర గాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం హుటా హుటిన కొల్లాపూర్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను పరిశీలించి అప్పటికే చనిపోయిందని తెలిపారు. గంగమ్మ మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు.


మృతి చెందిన మహిళ

## పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 20 ప్రభాతవార్త :** 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగస్తుల బ్యాలెట్ ఎన్నికలు మక్తల్, నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గాల పోలీసులకు, ఆర్టీసి సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10 గం.ల నుండి 5 గం.ల వరకు నిర్వహించడం జరిగింది. జనరల్ అబ్జర్వర్ బిపి చౌహాన్, పోలీస్ అబ్జర్వర్ డిఐజి ధృవ్ ఐపిఎస్, జిల్లా కలెక్టర్ ఉద్యోగస్తుల ఎన్నికల సరళిని పరిశీలించారు.



# ఎన్నికల్లో పాల్గొనే ఓటర్‌కు గుర్తింపు కార్డులు తప్పనిసరి

### ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఇటిక్యాల, నవంబరు20 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చే ఓటరుకు సంబంధించిన 13 రకాలలో ఏదో ఒకటి గుర్తింపు కార్డు తప్పనిసరి అని అదే విధంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఎపిఓ, ఇతర సిబ్బంది పని చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని ఏకశిలా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పిఓ, ఏపిఓ, శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరై మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓ, ఎపిఓలు ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. ఎన్నికల శిక్షణ కార్యక్రమాల్లో శిక్షణ పొందుతున్న పిఓ, ఎపిఓలు, ఈవిఎం, వివి ప్యాట్లు, హ్యాండ్‌బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ మొదలు కొని పూర్తయ్యేవరకు బాధ్యతగా ఉండాలని, శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈవిఎంలు సరిగా పనిచేసేలా ఉండేలా చూసుకోవాలని అలంపూర్ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఒక బ్యాలెట్ యూనిట్‌లు ఉంటుందని బ్యాలట్ యూనిట్‌కు, వివి ప్యాట్‌కి కనెక్షన్ చేయాలని, వివిప్యాట్ కాంట్రోల్ యూనిట్‌కు కనెక్షన్ చేయాలని తెలిపారు. 30వ తేదీన పోలింగ్ ప్రారంభానికి కంటే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్ నిర్వహించాలని, మాక్ పోలింగ్‌ను ఉదయం 5.30 గం.లకు చేపట్టాలని, ఏజెంట్ల మాక్ పోల్‌కు హాజరు కానప్పుడు 15 నిమిషాలు ఆగి లేనిపక్షంలో మైక్రో పరిశీలకులకు సమాచారమిచ్చి ప్రారంభించాలని ముందుగా మాక్ పోలింగ్ చేసి అందరు అభ్యర్థులకు 0 ఓట్లు ఉన్నాయని ఏజెంట్లకు చూపించాలని మొత్తం 50 ఓట్లు పోల్ అయ్యాక సియులోని క్లోజ్ బటన్ ప్రెస్‌చేసి క్లియర్ చేయాలన్నారు. మాక్‌పోల్ సర్టిఫికెట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉదయం 7 గం.లకు పోలింగ్ ప్రారంభించాలని ముందుగా ముందురోజు 29వ తేదీన అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఎన్నికలకు సంబంధించిన వస్తు సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ల వారిగా చేస్తారని పోలింగ్ స్టేషన్‌లకు ఈవిఎంలను అందజేస్తామని, లిస్టు ప్రకారంగా ఈవిఎంలు సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ కరెక్ట్‌గా ఉన్నదో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తగా పోలింగ్ నిర్వహించేలా ఉండాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల నందు 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని తెలిపారు.ఎన్నికల విధులలో కేటాయించిన అధికారులు ఉండాలని అలసత్వంవహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలలో ప్రతి అంశం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే నడుచుకోవాలని పోలింగ్‌లో పిఓ, ఎపిఓ, నియమావళి వరకు ప్రకారం ఓటరు నమోదు వంటి అంశాలు గుర్తుంచుకోవాలని సూచించారు. మరోసారి ఈ నెల 26,27 తేదీలలో శిక్షణ ఉంటుందని ఈ సమయంలో అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటు కొరకు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా పలువురు పిఓ, ఎపిఓల నుండి శిక్షణలో తెలుసుకున్న అంశాలపై పలువురు నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పాల్గొన్న అధికారులు పోలింగ్ సమయం ముగిసిన తర్వాత గమ్యం చేరుకునేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, అలంపూర్ నియోజకవర్గ కేంద్రం తహసిల్దార్ మంజుల, ఇటిక్యాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎపిడి నాగేంద్రం, ఎంపిడిఓ రాఘవ, డిప్యూటి తహసిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, ఆయా మండలాల రెవెన్యూ సిబ్బంది ఎన్నికల్లో పాల్గొనే పిఓ, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి


ఎర్రవల్లిలో ఎన్నికల శిక్షణకు హాజరైన పిఓ, ఎపిఓలు

## సీఎం పర్యటనకు ఎమ్మెల్యే అబ్రహం దూరం



**ఉండవెల్లి, నవంబరు20 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం అలంపూర్ నియోజకవర్గ పర్యటనకు ఎమ్మెల్యే అబ్రహాం గైర్హాజరు కావడం నియోజకర్గంలో ఆసక్తికరంగా చర్చలు జరుగుతున్నాయి. ముందుగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్ ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి అందుకనుగుణంగా అందరు ఎమ్మెల్యేలతో పాటు అబ్రహాం అభ్యర్థిని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఒత్తిడి మేరకు సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అబ్రహాంకు బిఫామ్ ఇవ్వకుండా ఎమ్మెల్సీ వ్యక్తిగత సహాయకుడిగా ఉండే విజయుడికి ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చలు జరిగాయి. విజయుడి తరపున అలంపూర్‌లో నిర్వహించిన ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతున్న నేపథ్యంలో మంత్రులు, నియోజకవర్గ ముఖ్య నేతలు ఆహ్వానించినప్పటికి అబ్రహాం సభకు హాజరుకాలేదు. విజయుడికి బీఫామ్ ఇచ్చినప్పటి నుండి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యే అబ్రహాం ముఖ్యమంత్రి అలంపూర్ సభకు వస్తున్న సందర్భంగా తప్పనిసరిగా హాజరు కావచ్చని భావించారు. కాని అబ్రహాం ఇంటికే పరిమితం అయ్యారు. ఎమ్మెల్యే అబ్రహాం త్వరలోనే రాజకీయంగా నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## రూ. 2,97,400 నగదు పట్టివేత


పోలీసు తనిఖీలలో పట్టుబడ్డ నగదు

**ఉండవెల్లి, నవంబరు20 ప్రభాతవార్త:** సోమవారం ఉదయం పోలీస్ తనిఖీలలో భాగంగా కర్నూలుకు చెందిన జింకల రమణరెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి రూ.2,97,400లు ఎటువంటి రసీదులు లేకుండా కర్నూలు నుంచి హైదరాబాద్‌కు కిరాణా సరుకులకు పోతున్నామని చెప్పగా దానికి సంబంధించి రసీదులు కూడా ఏమి లేకపోవడంతో ఈ డబ్బులను సీజ్‌చేసి డిస్ట్రిక్ట్ క్రేవెన్స్ కమిటికి గద్వాలకు పంపడం జరిగింది. ఈ తనిఖీలలో ఎస్సై బాలరాజు, ఎఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఈరన్న, కానిస్టేబుల్ ఖాదర్, హోంగార్డు నరసింహ, ఐటిబిపిసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల స్లిప్పుల పంపిణీ

**అచ్చంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త:** మల్లాపూర్‌పెంట, సార్లపల్లిపెంట, ఫర్హాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సతీష్‌కుమార్ ఐఎఎస్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందజేయాలని, ఈవీఎంల నిర్వహణ, భద్రతపరమైన అంశాలపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట ట్రైబెల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్‌రెడ్డి, ఐటీడీఎ మేనేజర్ జాఫర్ తదితరులు ఉన్నారు.

### పిఓ, ఏపిఓలు ఈవిఎం యంత్రాల పనితీరుపై

# సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- గద్వాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి నవంబర్ 20 ప్రభాతవార్త:** ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓలు ఈవిఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంఎఎల్‌డి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందుతున్న పిఓ, ఏపిఓలు, ఈవిఎం, వి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ మొదలు కొని పూర్తి అయ్యేవరకు బాద్యత గా ఉండాలని, శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైనా అవగాహనను ఏర్పర్చుకోవాలని తెలిపారు. ఈవిఎం కనెక్షన్ సరిగా చేయాలని, 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్ లు ఉంటాయని, రెండవ బ్యాలెట్ యూనిట్ ఒకటవ బ్యాలెట్ యూనిట్‌కు, ఒకటవ బ్యాలట్ యూనిట్ నుండి వీవీప్యాట్ కి కన్నెక్ట్ చేయాలని, వీవీప్యాట్ కంట్రోల్ యూనిట్ కు కనెక్ట్ చేయాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి కంటే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ను ఉదయం 5:30 గంటలకు చేపట్టాలని, ఏజెంట్ల మాక్ పోల్ కి హాజరు కానపుడు 15 నిమిషాలు ఆగి లేనిపక్షంలో మైక్రో ఓబ్జేర్వేర్ కు సమాచారాన్ని స్టార్ట్ చేయాలని, ముందుగా సి.యు లో క్లియర్ బటన్ ప్రెస్ చేసి సి.యు లో అందరు క్లియర్ అభ్యర్థులకు 0 ఓట్లు ఉన్నాయని ఏజెంట్లకు చూపించాలని మొత్తం 50 ఓట్లు పోల్ అయ్యాక సి.యు లోని క్లోజ్ బటన్ ప్రెస్ చేసి క్లియర్ చేయాలన్నారు. మాక్‌పోల్ నిర్వహించి తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని తెలిపారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయాలనీ తెలిపారు. 29వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ ప్రియదర్శిని కళాశాల నందు సేక్టర్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్ లకు ఈవిఎంలను అందజేస్తామని, లిస్టు ప్రకారంగా ఈవిఎంలు సీరియల్ నెంబర్, పోలింగ్ స్టేషన్ కరెక్ట్ ఉన్నదో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఓటర్లను ఐడి కార్డు ద్వారా గుర్తించాలని, ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రతగా పోలింగ్ నిర్వహించేలా ఉండాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల నందు 100 శాతం వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. సియు, బియు సమస్య వస్తే రీప్లేస్ చేయాల్సి ఉంటుందనితెలిపారు. శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అపూర్వ చౌహాన్, శిక్షణ అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా గ్రామ కార్యదర్శి ఎదిరింటి నర్సిములు

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 20 ప్రభాతవార్త:** కోటకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేతలు కమ్యూనిస్టు పార్టీకి చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారని అబద్ధపు ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫొటోలు పెట్టుకుని వారి నాయకులకు వారి కండువాలే వేసి కమ్యూనిస్టు పార్టీకి చెందిన 30మంది కార్యకర్తలు చేరారని అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారు. మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అంటే జూటా పార్టీ అని మళ్లీ రుజువు చేసుకున్న కోటకొండ బిఆర్ఎస్ పార్టీ గతంలో ఒకసారి కొందరిని దేవాలయాలకు డబ్బులు ఇప్పిస్తాం. బోర్లు వేయిస్తామని చెప్పి తీసుకెళ్లి కండువాలు కప్పి వారిని మోసం చేసినట్లుగా ఇప్పుడు కూడా అదే రకమైన మోసాన్ని ప్రచారాన్ని ప్రారంభించారు. ఇప్పటికే ఓడిపోతామని గ్రహించి ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని స్థితిలో ఉన్నారు. కోటకొండ మండలం కాకపోవడానికి మొదటి కారకులు కోటకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులే అని వారు మరిచిపోయినట్టున్నారని అన్నారు. తప్పుడు ప్రచారం చేయడంలో మాత్రం దిట్టని, బిఆర్ఎస్ జూట పార్టీ అని రుజువు చేసుకున్నారు. గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామానికి చెందిన అధ్యక్షుడు స్టేటస్‌లో కమ్యూనిస్టు పార్టీలు, కార్యకర్తలు, అని చెప్పి ఫొటో పెటుకున్నారు. ఆ ఫొటోలో ఉన్నది పూర్తిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులేనని, కాబట్టి ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని గ్రామ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం..

**మీకు అండగా నిలిచిన ప్రభుత్వానికి మీరు అండగా నిలవండి...**

**గీత కార్మికులను ఆదుకున్నది కేసీఆర్..**

**గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల...**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల...

**కొత్తకోట, నవంబర్ 20, ప్రభాతవార్త:** సర్వాయి పాపన్న మనకు ఆదర్శం అని మీక అండగా నిలిచిన ప్రభుత్వానికి మీరు అండగా ఉం డాల్సి న అవసరం ఎంతైనా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీపీఆర్ గార్డెన్స్‌లో దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని గ్రామల గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమా నికి దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని గ్రామల గౌడ కులస్తుల ఆత్మీ య సమ్మేళనం కార్యక్రమానికి దేవ రకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్‌తో కలిసి హాజర య్యారు. తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులను ఆదుకున్నది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నదని మండిపడ్డారు. గౌడ కులస్తులకు ఆత్మగౌరవం కోసం హైదరాబాద్ లో గౌడ్ భవనం నిర్మాణం చేసిందని అలాగే హైదరాబాద్ సెంటర్లో నీర కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గీత కార్మికుని కింద 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తుందని అన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి గౌడ కులస్తులు బిఆర్ఎస్ పార్టీలో కాటం ప్రదీప్ కుమార్ గౌడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా గీత కార్మికులను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, శేఖర్ గౌడ్, వెంకటన్న గౌడ్, తిరుపతన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆల

## విజయవంతంగా భేటీ బచావో ..

# భేటీ పడావో కార్యక్రమం

**ఉప్పునుంతల, నవంబరు 20 ప్రభాతవార్త:** ఐసిడిస్ బల్మూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఉప్పు నుంతల కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో అంతర్జాతీ య బాలల దినోత్సవం, భేటీ బచావో భేటీ పడావో కార్య క్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసి డిఎస్ సూపర్‌వైజర్ అమృత మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో పిల్లలపై జరుగుతున్న అకృత్యాలు, పిల్లల సాధికారత, ఆరోగ్య భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. సాంగ్స్, స్పీచ్‌లో పాల్గొన్న పిల్లలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం పిల్లలకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. కార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత, బిపాషా, చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ మల్లేష్, ఉమెన్‌హబ్ సునీత, చైల్డ్ హెల్ప్ లైన్‌ప్రమీల, వైద్యాధికారిణి సంధ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత


**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

As per the judgement dated 25th september, 2018, of Honble supreme court in WP(civil)No.536 of 2011(public interest foundation & Ors.Vs.union of india & another)

Name & address of the candidate : SARITHA,HOUSE NO.4-33,BC & SC COLONY,JALLAPUR VILLAGE,MANOPAD MANDAL, ALAMPUR TALUKA,JOGULAMBA GADWAL DIST.

Name of the political Party: INDIAN NATIONAL CONGRESS(INC)

Name of the Election :GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY- 2023

Name of the Constituency : 79 - GADWAL CONSTITUENCY

I SARITHA ( name of the Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal case

**(A) pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XII METRO POLITAN MEGIS TRATE, CYBER ABAD,AT RAJEN DRANAGAR | CRIME NO.155/2023 OF P.S RGI AIRPORT CYBER ABAD, | Pending | U/S 406,420,120b, 506 IPC, 156(3) CRPC, Allega tion criminal breach, chea ting, criminal conspiracy & criminal intimidation. A private complaint lodged before the Hounable court that A2(Saritha) taken advance amount by selling a plot and not coming forward to register the same, In favour of complainant. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not Applicable | Not Applicable | Not Applicable |

SARITHA
INDIAN NATIONAL CONGRESS (INC)
CONTESTING CANDIDATE -79.
GADWAL CONSTITUENCY

Sd/- K SHAFIULLA
ADVOCATE
GADWAL


# భూత్పూర్‌లో వేడెక్కుతున్న రాజకీయం..

## -పోటా పోటీ ప్రచారాలు.. మరో వారం రోజుల్లో అభ్యర్థులకు పరీక్షలు..



**భూత్పూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న భూత్పూర్ పట్టణ, మండల ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. గడచిన పక్షం రోజులను నిశితంగా పరిశీలిస్తే అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అలుపెరగకుండా ప్రచారాన్ని సాగిస్తున్నారు. తెల్లవారు జాము మొదలు రాత్రి పది గంటల వరకు నిరవధికంగా ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయా మండలాల అధ్యక్షులు, మున్సిపల్, మండల పరిషత్, సింగిల్ విండో చైర్మన్లతో పాటు మరికొంత మంది ముఖ్యనేతలు, స్థానిక నేతలు, సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ మండలాధ్యక్షుల్ని కూడగట్టుకుని విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. రెండు సార్లు అవలీలగా గెలుపొందిన తాను ఈ సారి కూడా సునాయాసంగా విజయం సాధిస్తాననే ధీమాను వ్యక్తం చేస్తు ముందుకు సాగుతున్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయనే గట్టి నమ్మకంతో ఉన్నారు. ఏ ఊరికావూరు నాయకులకు బాధ్యతలప్పగించి స్థానికంగా ఉండే నాయకులను ఇంటింటికి తిప్పుతూ ఓటు బ్యాంకును కూడగట్టుకునేందుకు ప్రతయత్నిస్తున్నారు. మరో వారం రోజులే గడువుండడంతో కారు జోరును పెంచినట్లు పలువురు భావిస్తున్నారు. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు జి మధూసూధన్‌రెడ్డి (జీఎంఆర్)కూడా అధికార పార్టీ అభ్యర్థికి ధీటుగా జీఎంఆర్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తల్ని కూడగట్టుకుని ప్రచారాన్ని సాగిస్తున్నారు. స్థానిక నేతలకు బాధ్యతలప్పగించి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాలను కలియతిరుగుతూ ఓటు బ్యాంకును సంపాదించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అడుగు ముందుకేస్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ధీటుగా నువ్వా..? నేనా..? అన్న చందంగా ప్రచారం చేస్తు ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. పోటాపోటి ప్రచారంలో ఓటర్లు మేకంటే మీకే వేస్తామని అభ్యర్థులకు బేషరతుగా హామీలిస్తున్నారు. అయితే బ్యాలెట్ చేతికందాక ఓటర్లయిన ప్రజలు ఓటు ఎవరికి వేస్తారన్నదీ నిర్వివాదాంశమని పలువురు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పోటాపోటిగా ప్రచారాలు చేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటుంటే జాతీయ పార్టీ బీజేపీ అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డి మాత్రం సీమితంగా, సాదాసీదాగా ప్రచారాస్త్రాలు వినియోగిస్తున్నారని పలువురు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. భూత్పూర్ పట్టణ, మండల ప్రాంతాలలో కాస్త కారు జోరు పెరగగా, హస్తవా సి కూడా బేష్ అనిపించుకున్నప్పటికిని కమలం మాత్రం వాడిన ట్లు కన్పిస్తోందని పలువురు పరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి అనూహ్యరీతిలో చివరి నిమిషమంలో పార్టీ తరఫున టికెట్ తెచ్చుకున్నందుకు పార్టీనే నమ్ముకుని ఏళ్ల తరబడి ఉన్న తమను కాదని అప్పుడే పార్టీలో చేరిన నూతన వ్యక్తికి అధిష్టానం టికెట్ కేటాయించిందనే అక్కసుతో కొందరు బీజేపీ ముఖ్యనేతలు, స్థానిక కార్యకర్తలెవరూ పార్టీ తరఫున ప్రచారంలో పాల్గొనడంలేదనే విమర్శలు బాహటంగానే వివవస్తున్నాయి. ఇవి ఒక్కింతకు పార్టీ అభ్యర్థికి మైనస్ పాయింట్‌గా మారిందనే అభిప్రాయం లేకపోలేదు..ఏదే మైనా మరో వారం రోజుల్లో జరిగే ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో..ఎవరిని తిరస్కరిస్తుందో చెప్పడం కష్టమనే అభిప్రాయం కూడా బాహటంగానే వినవస్తోంది.

## రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల భర్తీపై

# ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

**రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల భర్తీపై**

**ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి**

**5 లక్షల కోట్లు తెలంగాణ రాష్ట్రం అప్పులు**

**1 లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేసిన పూర్తిస్థాయిలో అందని సాగునీరు**

**కెసిఆర్ మాయమాటలు తెలంగాణ ప్రజలు నమ్మబోరు**

ఇటిక్యాల, నవంబరు 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఎన్ని లక్షల మందికి కల్పించారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని అలాగే ఇప్పటికే 5 లక్షల కోట్లు తెలంగాణ రాష్ట్రం అప్పులు చేశారని 1 లక్ష 30 వేల కోట్లు పెట్టి ఖర్చుచేసి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన కనీసం యాభైవేల ఎకరాలకు సాగునీరు అందడం లేదని మేడిగడ్డ ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిపోయిందని ఆ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో పెను మార్పులు తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీనియర్ కాంగ్రెస్‌నేత, మాజీ ఎంపి మంద జగన్నాథం ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నేత మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ప్రభుత్వంపై నిరుద్యోగ యువత ఉద్యోగులు రైతులు, ప్రజలు బలహీనవర్గాల వారు అసంతృప్తిగా ఉన్నారని ఎన్నికల బహిరంగ సభలో కెసిఆర్ మెజీషియన్‌గా పనిచేస్తూ ప్రజలకు లేనిపోని భ్రమలు కల్పిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఆరాటం పరిపాలనలో కూడా అటువంటి విధానాలు అవలంబించాలని కెసిఆర్ మాయ మాటలు నమ్మి రెండుసార్లు అధికారం అప్పజెప్పారని కానీ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబంలోనే తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని ఆరోపించారు. 75 సంవత్సరాల భారతదేశ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్, జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు కట్టించారని ప్రాజెక్టులు ఇప్పటివరకు కుంగిపోలేదని లీకులు కాలేదని కానీ 3 సంవత్సరాల క్రితం కట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు ఇప్పటికే కుంగిపోయిందని కేంద్ర ప్రభుత్వం అధికారుల బృందం కూడా హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని వివరించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా 87,500ల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం ఆర్డీఎస్ ప్రాజెక్టును పట్టించుకోలేదని తన బాధ్యతగా తీసుకుని తుమ్మిళ్ల ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావడంతో మంజూరు చేశారని ఆ ఎత్తిపోతల పథకం అసంతృప్తిగానే మిగిలిపోయిందని పథకం కింద భాగంగా మూడు రిజర్వాయర్లు పూర్తి చేస్తేనే అలంపూర్‌లోని చివరి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం

ఆయకట్టు రైతులకు సాగునీరు అందే అవకాశం ఉందని ప్రస్తుతం రైతులకు సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. అదేవిధంగా ఆదివారం శాంతినగర్‌లో జరిగిన ఎన్నికల సభలో కెసిఆర్ తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ప్రాజెక్టు కింద పెండింగ్ ప్యాకేజీ పనులపై హామీ ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ ఏవిధంగా అన్యాయానికి గురైందో చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటిల మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో చదువుకునే వారికి ఫీజు రియాంబర్స్‌మెంట్ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బిసిలకు బిసి బంధుతో మరో మోసం చేశారని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపానని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు కెసిఆర్ ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రంలో ఆయా వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కెసిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో కెసిఆర్ పదేళ్ల పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో యువ నాయకుడు మంద శ్రీనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బల్గెర నారాయణరెడ్డి, సర్పంచ్ జోగుల రవి, ప్రభాకర్‌రెడ్డి, రుక్మానందరెడ్డి, వెంకటేష్ యాదవ్, జయచంద్రారెడ్డి, మధునాయుడు, ప్రభుదాసు, లింగరాజు, మంద దేవన్న, సంజన్న పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మీదుగా మరో జాతీయ రహదారి..!

## రోడ్డు రవాణాశాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి

**కొల్లాపూర్, నవంబరు 20 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గం మీదుగా మరో జాతీయ రహదారిని మంజూరు చేస్తానని కొల్లాపూర్ బిజెపి పరివార్ సభలో కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కారి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో బిజెపి పరివార్ సభలో పాల్గొన్న ఆయన కొల్లాపూర్ బిజెపి పార్టీ అభ్యర్థిగా సుధాకర్‌రావును గెలిపిస్తే నెల రోజుల్లో గద్వాల, అలంపూర్ వయా గుందిమల్ల వెల్టూరు మీదుగా చిన్నంబాయి, కొల్లాపూర్ నుండి అచ్చంపేట డిండి మల్లేపల్లి వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారిని మంజూరు చేస్తానని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో కొల్లాపూర్ ప్రజలకు హామీగా ఇచ్చిన సోమశిల సిద్ధేశ్వరం జాతీయ రహదారిని మంజూరు చేయడం జరిగిందని అవి పనులు సైతం కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కాకపోయినా జాతీయ రహదారి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో గెలిపిస్తే కొల్లాపూర్ గ్రూపు రేఖలు మారుస్తామని కేంద్ర మంత్రి అన్నారు. బిజెపి అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు మాట్లాడుతూ గత ఎన్నికలలో నేను గెలవకపోయిన కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి కోసం నేను ఇదే సభ స్థలంలో సోమశిల సిద్ధేశ్వరం వంతెన మరియు నేషనల్ హైవే మంజూరు కావాలని అడిగాను అని కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి మంజూరుచేసి పనులు జరుగుతున్నాయని సుధాకర్‌రావు తెలిపారు. తాను కేంద్ర మంత్రికి



సభలో పాల్గొన్న ప్రజలు



సభనుద్దేశించి మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

మరొక నేషనల్ హైవే జోగులాంబ గద్వాల నుండి గొందిమల్ల వెలటూరు చిన్నంబావి మీదుగా మీదుగా కొల్లాపూర్ అచ్చంపేట, డిండి మల్లేపల్లి హైవే వరకు 4 లైన్ జాతీయ రహదారిని మంజూరు చేయాలని ఆయనను కోరానన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి గెలిచిన వెంటనే హైవేను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. దీంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో నంద్యాల నుండి జడ్చర్ల వరకు రైల్వే లైన్‌తో ఒక జంక్షన్‌గా మారతుందని అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గం పారిశ్రామిక వాడగా రూపొందుతుందని అన్నారు. బిజెపి అజెండాలో ఎస్సీ, ఎస్టీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపు, తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేయడానికి ముందుకు వచ్చిందని ప్రజలు ఆశీర్వదించి బిజెపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కొల్లాపూర్ నుండి ఎమ్మెల్యేగా ఎల్లేని సుధాకర్‌రావును గెలిపిస్తే మీరు కోరుకుంటున్నట్లు కొల్లాపూర్‌కు ఇంకొక్క జాతీయ రహదారి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు సింగోటం రామన్న, తాలూకా నాయకులు మేకల శ్రీనివాసులు, సందు రమేష్, సిరుపురం మహేష్, కడ్తాల తిరుపాల్ కృష్ణయ్య, మహిళామోర్చా నాయకులు రోజారమణి, బీజ్జ జ్యోతి నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.